https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
ఆదివారం/డిసెంబర్/18/2022
https://vijayamdaily.com



# షర్మిళ నీ భాష మార్చుకో

## బీజేపీ వదిలిన బాణం నువ్వు

- సీఎం కేసీఆర్ ను విమ్మర్శించే స్థాయి నీకు లేదు
- నర్సంపేట పరిస్థితి పాలేరులో రానీచ్చుకోవద్దు
- పద్దతి మార్చుకోకపోతే తెలంగాణ ప్రజలు తరిమికొడతారు
- తెలంగాణ రాష్ట్రాన్ని ముంచింది వైఎస్ఆర్ కదా..?
- బయ్యారం స్టీల్ ప్లాంట్ ను అడ్డుకుంది వైఎస్ఆర్ కదా..?
- మూడు రాజదానుల పేరుతో ఏపీని నాశనం చేసింది మీ అన్న కాదా..?
- వైఎస్ షర్మిళపై మండిపడిన ఎమ్మెల్సీ తాతామధుసూదన్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

వైఎస్ షర్మిళ మాట తీరును, తన బాషను మార్చుకోవాలని లేకపోతే తెలంగాణ ప్రజలు తరిమికొడతారని వైయస్ షర్మిల తీరుపై ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతామధుసూదన్ తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ సంక్షేమ పథకాలపై అవకలు చవాకులు పేల్చే స్థాయి నీది కాదు షర్మిల.. కరుణగిరి సాక్షిగా నీ మాటలు వెనక అంతర్యమేంటో తేలిపోయిందని ఆరోపించారు. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధు మాట్లాడుతూ బిజెపి వదిలిన బాణంగా, బీజేపీ స్పాన్సర్ గా వైయస్ షర్మిల తీరు బహిర్గతమైందన్నారు. నీ భాష తీరుతో మహిళా లోకం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు.

మిగతా 2లో..

### కొనసాగుతున్న పోలీస్

# దేహదారుడ్య పరీక్షలు

**9వరోజు హాజరైన 980 మంది పురుష అభ్యర్థులు**

**తుది పరీక్షలకు అర్హత సాధించిన 626 మంది అభ్యర్థులు**




(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్టైండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు 8రోజుల పాటు కొనసాగగా, శనివారం 9వ రోజు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరైయ్యారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు మొత్తం 980 మంది హజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 626 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. మొత్తం1192 మంది అభ్యర్థులు హాజరు కావాల్సివుండగా 980 మంది హజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఎక్కడ ఇబ్బందులు జరగ్గకుండా చర్యలు తీసుకుంటున్నారు. అడిషనల్ సీపీ తోపాటు ఏసీపీలు, డీఎస్పీలు పర్యవేక్షణ చేస్తుండగా, ఎస్ఐ లు, సీఐలు అభ్యర్థుల ఎంపిక కు గల సూచన్లు, సలహాలు ఇస్తున్నారు




### పోట్ల నాగేశ్వరరావుకి అడుగడుగున

# ఘన స్వాగతం



-6 వేల మందితో భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
-డప్పులు, కోలాటం, గిరిజన నృత్యాలు చేస్తూ స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
-మహిళలు హారతి ఇచ్చి అపూర్వ స్వాగతం పలికారు
-కొత్తగూడెం గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని నినదించిన కాంగ్రెస్ శ్రేణులు

వివరాలు 2లో..

# సమాజానికి ఏం ఇస్తున్నామో అది తిరిగి పొందాలి

**అవినీతి రహిత సమాజం కోసం పనిచేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు**



2లో..

# షర్మిళ నీ భాష మార్చుకో

**(మొదటిపేజీ తరువాయి)**

వైయస్సార్ టి.పి అధ్యక్షురాలు వైయస్ షర్మిల తన పార్టీ కార్యాలయం భూమి పూజ సందర్భంగా మాట్లాడిన వ్యవహార శైలిని ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలో ఆదర్శమైన పాలన కొనసాగుతుంది. ఎన్నికల మానిఫెస్టోలో ఉన్న హామీల తో పాటు ప్రజా సంక్షేమం కోసం లేని వాటిని కూడా అమలు చేస్తున్న ఘనత కేవలం కేసీఆర్ దేనని అన్నారు. రాజశేఖర్ రెడ్డి బిడ్డలం గా మడమతిప్పం అంటూనే ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు పూర్తవ్వగానే మూడు రాజధానుల పేరుతో అమరావతిని ముంచేశారని ఆరోపించారు. ఒక యజ్ఞం లాగా తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుంటే ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక రాక్షసుల్లాగా అడ్డుకునేందుకు బీజేపీ పెద్దలు పంపిన రాక్షసులు మీరంటూ ఎద్దేవ చేశారు. ప్రశాంతం తో ఉన్న తెలంగాణలో బీజేపీ పెద్దలతో కలిసి వారి డైరెక్షన్ తోనే పాలేరు వేదికగా అలజడి సృష్టించేందుకు షర్మిల ఎంతటి దారుణానికైనా పాల్పడుతుంది. ఆంధ్ర నుండి వచ్చి తెలంగాణలో ప్రశాంతంగా తిరుగుతున్న మీ స్వేచ్ఛకు కారణం – తెలంగాణ ప్రభుత్వం మరియు కేసీఆరేనని .. స్వయానా నీ అన్న పాలిస్తున్న ఆంధ్రప్రదేశ్ లో ఒక ప్రాంతీయ పార్టీకి ఇంత స్వేచ్ఛ ఉందా.. ? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో పాలేరు అభివృద్ధికి భక్త రామదాసు కరువును పాలదొస్తూ ఒక సువర్ణ అక్షరాన్ని లికింపజేసింది. గతంలో నీ తండ్రి జలయజ్ఞం లాగా వేలకోట్లు దండుకోలేదు. నువ్వు పోటీ చేయాలనుకున్న పాలేరులోనే భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి కేసీఆర్ నీళు ఇస్తున్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణలో జరుగుతున్న సంక్షేమ పాలనపై చర్చకు సిద్ధమా..? పాలేరులో కనీసం ఒక ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని నీవు అనకుండా, నీకు కళ్ళకు కట్టే విధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని తిప్పి చూపిస్తాడు, చూసేందుకు సిద్ధంగా ఉన్నావా..? అని ప్రశ్నించారు. వైయస్ షర్మిల నీ భాష మార్చుకో లేకపోతే పాలేరు మరియు ఖమ్మం జిల్లా ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణ బిడ్డల రక్తం మరిగిన పులిబిడ్డవు నీవు.. ఇదే ఖమ్మం జిల్లాలో ముదిగొండ గడ్డ వేదికగా రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిన చరిత్ర మీ కుటుంబానిదే.. చర్చల పేరుతో తెలంగాణ బిడ్డల ప్రాణాలు తీసిన నీచ చరిత్ర మీ కుటుంబానిదే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అడుగడుగునా కేసిఆర్ గారు ఉద్యమిస్తుంటే నీ తండ్రి రాజశేఖర్ రెడ్డి మీ అన్న జగన్మోహన్ రెడ్డి నువ్వు అడ్డుపడింది నిజం కాదా..? తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బహిర్గతంగానే వ్యతిరేకించిన తెలంగాణ ద్రోహులు మీరు .. బీజేపీ పార్టీతో కుమ్మక్కై నేడు తెలంగాణపై ఏదో ప్రేమ ఉన్నట్లు నాటకాలు వేస్తే తెలంగాణ బిడ్డలు గ్రహించలేరు అనుకోవడం మీ పొరపాటు. ఇకనైనా బుద్ధిగా మెలగాలని ప్రశాంతమైన తెలంగాణలో మీ పార్టీ ప్రచారం చేసుకుంటూ ఎటువంటి చర్చలు చేసిన మేము స్వాగతిస్తాం. బిఆర్ఎస్ ప్రభుత్వం పై, కేసీఆర్ పై ఎటువంటి చవకులు పేల్చిన ఖబర్దార్! అదే స్థాయిలో సమాధానం చెబుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్పీ చైర్మన్ కమల్ రాజు, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, కూసుమంచి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, జిల్లా యువజన అధ్యక్షులు కృష్ణ చైతన్య, రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ జడ్పిటిసి వైవి ప్రసాద్, ఉద్యమకారులు శేషు , వెంకటరమణ, సుబ్బారావు, పగడాల నరేందర్, శ్రీను , వెంకటేష్, ఆసిఫ్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# పోట్ల నాగేశ్వరరావుకి అడుగడుగున ఘన స్వాగతం





(భద్రాద్రికొత్తగూడెంప్రతినిధి–విజయంన్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నియమితులై మొదటి సారి కొత్తగూడెం నియోజకవర్గం విచ్చేసిన పొట్ల నాగేశ్వరరావుకి కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి అఖండ స్వాతం పలికారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు ప్రత్యేకంగా మహిళలు హారతి ఇచ్చి అపూర్వ స్వాగతం పలికారు. డప్పులు, కోలాటం, గిరిజన సంప్రదాయ నృత్యాలు చేస్తూ టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ, పొట్ల నినాదాలతో కొత్తగూడెం పట్టణ బజార్లు మార్మోగాయి. ర్యాలీని ఉద్దేశించి పొట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై అపార నమ్మకంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు జిల్లాలో ఉన్న మిగితా నాలుగు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, రాబోయే ఎన్నికలలో కార్యకర్తలు అంతా కష్టపడి రాష్టంలో,కేంద్రం లో అధికారంలోనికి తీసువచ్చేందుకు కృషి చేయాలని,జిల్లా నలుమూలల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బాలశౌరి, ధర్మరావు, నాగసీతారాములు తదితరులు హాజరైయ్యారు



# 5 మండలాల్లో 38 నూతన గ్రామపంచాయతీ భవనాలు

**- మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ.**

**- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.**



(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లోని పలు గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించుకోవడానికి, గ్రామ సంబంధితరికార్డులను తదితర సమాచారాన్ని భద్రపరచుకోవడానికి గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ ఎర్రబల్లి దయాకర్ రావు కి తమ సిఫారసు మేరకు క్రితం వినతి పత్రాన్ని అందజేయగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 38 గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. గ్రామపంచాయతీలు సామర్థవంతమైన నిర్వహణకు మౌలిక సౌకర్యంగా గ్రామపంచాయతీ భవనాల మంజూరు పట్ల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలంలో హనుమాతండా, చెన్నూరు, గోకవరం, కప్పలబంధం కిష్టయ్య బంజర, ఈస్ట్ లోకవరం, వెస్ట్ లోకవరం, మర్లపాడు, పుల్లయ్య బంజరు, ఓబుల్ రావు బంజర్, పెనుబల్లి మండలంలోని అడవిమల్లెల, కే దబ్బ్యా చౌడవరం, కందిమల్లవారి బంజర్, కరాలపాడు, కొత్తలంకపల్లి, పాత కుప్పనకుంట్ల, పార్థసారధిపురం, విఎం బంజర్, పాత అగ్రహారం, రామచంద్రపురం, సూరయ్య బంజరు తండా, సత్తుపల్లి మండలంలోని గౌరిగూడెం, కొత్తూరు, తల్లమడ రేగళ్లపాడు, రామగోవిందపురం, తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్, గోపాలపేట, మంగాపురం, మల్సూర్ తండా, రామచంద్రపురం, వేంసూరు మండలంలోని చిన్నమల్లెల, చౌడవరం, జయలక్ష్మీపురం, రాయుడుపాలెం, శంభునిగూడెం, చౌడవరం తండా, వైయస్ బంజర్ గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరైనట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు.

# స్వచ్ఛసర్వేక్షన్ టాయిలెట్స్ 2.0 ను ప్రారంభించిన ఎమ్మెల్యే హరిప్రియ




(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

పట్టణంలోని జగదాంబ సెంటర్లోని రహదారి ప్రక్కన స్వచ్ఛసర్వేక్షన్ టాయిలెట్స్ 2.0 లో భాగంగా నిర్మించిన టాయ్ లెట్స్ ను శనివారం ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎక్కడా కూడా ఏ పాలకులు కూడా నిర్మించని మరుగుదొడ్లను ప్రత్యేకించి ప్రధాన పట్టణ కూడలిలో స్త్రీల కోసం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని స్త్రీలు సద్వినియోగపరచుకోవాలని ఇబ్బందులకు గురికా వద్దని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ టాయిలెట్స్ 2.0 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్రావు, మున్సిపల్ కమిషనర్ అంకుశావలీలు పట్టణ పరిశుభ్రత పట్ల అంతేకాకుండా పట్టణ ప్రధాన కూడలలో ఉన్నటువంటి స్థలాన్ని ఎంపిక చేసి ప్రత్యేకంగా స్త్రీలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మరుగుదొడ్లు ఏర్పాటు చేశారని తెలిపారు .చిరు వ్యాపారాలు చేసే మహిళలు సైతం ఈ మరుగుదొడ్లను ఉపయోగించుకొని తమకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం సీనియర్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ కొడకంచి పద్మ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ అంకుశవాళులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, అధికారులు, జవాన్లు, తదితరులు పాల్గొన్నారు.

# 21న ఖమ్మంలో చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

## తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్




**తల్లాడ డిసెంబర్ 18 విజయం న్యూస్:**
ఈనెల 21వ తేదీన ఖమ్మంలో జరిగే తెదేపా బహిరంగసభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరవుతున్నారని, బహిరంగ సభకు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గ అబ్జర్వర్ పి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం తెదేపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో తెదేపాకు పూర్వ వైభవం వస్తుందన్నారు. సుమారు లక్షమంది ప్రజలతో మహా బహిరంగ సభ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ అధ్యక్షులను కలిసి సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దామోదర్ రావు, ప్రధాన కార్యదర్శి రాఘవులు, నర్సింగరావు, సురేష్ బాబు, స్థానిక నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర.





**తల్లాడ డిసెంబర్ 18 విజయం న్యూస్:**
తల్లాడ మండల పరిధిలోని పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర శని వారం పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలోనీ రైతు వేదికలో నిర్వహించిన పాల్గొని కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలోని ఏర్పాటు చేసిన నరయపురం గ్రామా నికి చెందిన పొట్టేటి జనార్దన్ రెడ్డి సైదమ్మ రెండవ కుమారుడు వెంకట నరసింహారెడ్డి స్నేహ రెడ్డిల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తల్లాడ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన షేక్ రఫీ అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గిదేవర వెంకట లాల్, వైరా మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, జడ్పిటిసి ప్రమీల, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫంలో తీవ్ర అంతరాయం

### -ప్రజల ఇక్కట్లు



**ఏన్కూర్ డిసెంబర్ 17 (విజయం న్యూస్)**
మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట గ్రామంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడి గ్రామస్తులు నానా అవస్థలు పడ్డారు. విద్యుత్ స్తంభాన్ని ఇసుక లారీ ఢీకొనడంతో అది విరిగిపోయింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది రాత్రివేళ సరఫరా పునరుద్ధరణకు సిబ్బంది శ్రమించినప్పటికీ అది పూర్తిస్థాయిలో సాధ్యపడకపోవడంతో గ్రామంలోని పలుచోట్ల అంధకారం పలుముకుంది. సరఫరా లేకపోవడంతో చిన్నారులు వృద్ధులు దోమల బారిన పడి నానా ఇబ్బందులు పడ్డారు. తిరిగి శనివారం మధ్యాహ్ననికి విద్యుత్ సరఫరాను పునరుద్దించారు. శుక్రవారం రాత్రి 10 గంటల నుంచి శనివారం మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఏకధాటిగా సుమారు 16 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

### -చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలి

### – అడిషనల్ కలెక్టర్ స్నేహలత



**ఏన్కూర్ డిసెంబర్ 17 (విజయం న్యూస్)**
వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ స్నేహలత అన్నారు. మన ఊరు– మనబడి, తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె ఏన్కూరు మండలంలోని నాచారం, జన్నారం గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. చిన్నారులతో మాట్లాడారు. చదవడం, రాయడం లాంటి అంశాల్లో విద్యార్థులు ఏ విధంగా ఉన్నారో పరిశీలించి అయితే విద్యార్థులకు చదవడం, రాయడం సరిగా రాకపోవడంతో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని కోరారు. అదేవిధంగా మన ఊరు – మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ అశోక్, ఎంఈఓ జయరాజు, సీఆర్పీలు లచ్చిరాం కృష్ణ ప్రసాద్, శివాజీ, సుమన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గార్ల ఒడ్డులో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**ఏన్కూరు డిసెంబర్ 17 (విజయం న్యూస్)**



ఏన్కూర్ మండల పరిధిలోని గార్లవోడ్డు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అభిషేకాలు తదితర కార్యక్రమాలు జరిగాయి. ఇవి వచ్చేనెల 14వ తేదీ వరకు జరగనున్నాయి. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వచ్చే నెల 14న స్వామి వారి కళ్యాణం జరగనుంది. ఈ కార్యక్రమాల్లో అర్చకులు బీటుకూరి వేణుగోపాలచార్యులు, నాగరాజాచార్యులు, కిరణ్ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దయానంద్,మువ్వ



**తల్లాడ డిసెంబర్ 18 విజయం న్యూస్:**
తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన పొట్టేటి జనార్దన్ రెడ్డి సైదమ్మ రెండవ కుమారుడు పోట్టేటి వెంకట నరసింహరెడ్డి, స్నేహ రెడ్డి వివాహ కార్యక్రమమునకు జిల్లా నాయకులు మట్టా దయానంద్ మువ్వ విజయ్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులు స్థానిక సర్పంచ్ మరిది కావడంతో మండల జిల్లాకు సంబంధించిన ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# నేడే టియుడబ్ల్యూజే జిల్లా మహాసభ

## –భారీగా తరలిరండి

### జర్నలిస్టులకు జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు



**ఖమ్మం, డిసెంబర్ 17(విజయంన్యూస్):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లాల 3వ మహాసభలు ఆదివారం ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్ లో జరగనుందని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం జరిగిన జర్నలిస్టు ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఎంతో గొప్పగా జరగనున్న ఈ మహాసభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆకుతోట ఆదినారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, చిర్రా రవి, రామకృష్ణ ఉపేందర్, సంతోష్, గుద్దేటి రమేష్ బాబు, బాలబత్తుల రాఘవ, యలమందల జగదీష్, అమరవరపు కోటేశ్వరరావు, టీఎస్ చక్రవర్తి, పిన్నెల్లి శ్రీనివాస్, కొరకొప్పుల రాంబాబు, జానీపాషా, కెవి, సంతోష్, అశోక్, ఉత్కంఠం శ్రీనివాస్, మెట్రో నాగేశ్వరరావు, గోపి, శ్రీధర్, మోహన్, వెంకట్ రెడ్డి, కృష్ణ, రవి, జీవన్ రెడ్డి, పానకాలరావు, వెంపటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే ఎర్రజెండా పుట్టింది

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**

పేద ప్రజల కోసమే ఎర్రజెండా పుట్టిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం పత్తిపాక నాగ సులోచన అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని ప్రజా సమస్యలు ఎక్కడుంటే అక్కడ కమ్యూనిస్టులు ఉంటారని, ఆ సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఎర్రజెండా పనిచేస్తుందని అని ఆయన అన్నారు. అలాగే డిసెంబర్ 29న జరిగే గొప్ప బహిరంగ సభను ప్రజలందరూ జయప్రదం చేయాలని కార్మిక వర్గం అంతా దాంట్లో పాల్గొనాలని మనమంతా కేరళ ముఖ్యమంత్రి విజయన్ కి లక్షలాదిగా తరలివచ్చి స్వాగతం పలకాలని ఆయన ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రం, సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, సిపిఎం 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజనేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, కార్పొరేటర్ ఎర్ర గోపి, తుషాకుల లింగయ్య, షేక్ హిమాం, శీలం వీరబాబు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా నాయకులు ముదాం శ్రీనివాసరావు, సిపిఎం 3 టౌన్ నాయకులు ఎస్కే బాబు, షేక్ మస్తాన్, రంగు హనుమంత చారి, సారంగి పాపారావు, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బెటి పుల్లయ్య, ఎర్ర మల్లికార్జున్, చీకటిమల్ల శ్రీనివాసరావు, నాయిని నరసింహారావు, ఎస్కే కాసిం, పోతురాజు జార్జి తదితరులు పాల్గొన్నారు.

# నామ పరమర్శలు- ఆశీర్వాదాలు



**ఖమ్మం, డిసెంబర్ 17(విజయంన్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఖమ్మం నియోజవర్గం లోని ఖమ్మం కార్పొరేషన్, రఘునాధ పాలెం తో పాటు ముదిగొండ తదితర మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఖమ్మం వర్తక సంఘం నాయకులు, నగర ప్రముఖ వ్యాపార వేత్త మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు అన్నయ్య శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా మెళ్ళచెర్వును, వారి అన్నయ్య కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఖమ్మం ఖిల్లాలో సూడా డైరెక్టర్ ఖాదర్ బాబు మాతృమూర్తి చనిపోయారు. వారి కుటుంబాన్ని కూడా నామ ఈ సందర్భంగా పరామర్శించారు.అనంతరం రఘునాధపాలెంలో చావా బోసుబాబు – విద్యాధరి దంపతుల ఇంటికెళ్లి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. వెలుగుమట్లలో కొంజేటి ప్రభాకర్ రావు దంపతుల ఇంటికెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎస్ ఆర్ కన్వెన్షన్ లో ఇంటూరి రవికుమార్ కుమారుడి వివాహానికి హాజరయ్యారు. గుసుగుంట్ల శ్రీనివాస్ గౌడ్ కుమార్తె వివాహానికి , ధనియాకుల చిన్నవీరస్వామి దంపతుల కుమార్తె వివాహానికి నామ హాజరై, నూతన జంటలను ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఖమర్, సౌకత్ అలీ, పాకాలపాటి శేషగిరి, పార్టీ డివిజన్ నాయకులు , చిత్తారు సింహాద్రి యాదవ్, గొడ్డేటి మాధవరావు, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పోలీస్ దేహదారుడ్య పరీక్షలు

## – 9వరోజు హాజరైన 980 మంది పురుష అభ్యర్థులు...

## – తుది పరిక్షలకు అర్హత సాధించిన 626 మంది అభ్యర్థులు..





**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లో స్పైండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్స్, కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు 8రోజుల పాటు కొనసాగగా, శనివారం 9వ రోజు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరైయ్యారు. ఈ దేహదారుఢ్య పరీక్షలకు మొత్తం 980 మంది హజరైయ్యారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. ఇందులో 626 మంది అభ్యర్థులు తుది పరిక్షలకు అర్హత సాధించారని తెలిపారు. మొత్తం1192 మంది అభ్యర్థులు హాజరు కావాల్సివుండగా 980 మంది హజరై ఈవెంట్లలో పాల్గొన్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. ఎక్కడ ఇబ్బందులు జరగ్గకుండా చర్యలు తీసుకుంటున్నారు. అడిషనల్ సీపీ తోపాటు ఏసీపీలు, డీఎస్పీలు పర్యవేక్షణ చేస్తుండగా, ఎస్ఐ లు, సీఐలు అభ్యర్థుల ఎంపిక కు గల సూచన్లు, సలహాలు ఇస్తున్నారు.

# జర్నలిస్ట్ జానిపాషాకు సత్కారం...

## –కార్ఇన్ ఆటో మార్ట్ మహమ్మద్ అజీమ్ అద్వర్యంలో...

**(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)**



లిటీయుడబ్ల్యూజే(టీజేఎఫ్) ఖమ్మం ప్రైస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్.కే. జానీపాషాకు ఖమ్మం జిల్లా వాసి, సౌదీఎన్ .ఆర్.ఐ. కార్ ఇన్ ఆటో మార్ట్ కార్ యాక్ససరీస్ సంస్థల అధినేత మహమ్మద్ అజీమ్ అధ్వర్యంలో శనివారం ఖమ్మం లోని వారీ సంస్థ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. జానిపాషా మరెన్నో పదవులు అలంకరించాలనీ వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, సయ్యద్ ఇస్మాయిల్ కు జానీపాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..అభినందనలు తెలిపిన మహమ్మద్ అజీమ్ కీ, స్పోర్ట్స్ ఈవెన్యూ షరూమ్ అధినేత నసీమ్, అఫ్రోజ్ భాయ్, నాసర్, అజ్ హర్, కరీమ్, సమీర్లకు రూలింగ్ వన్ టివి న్యూస్జర్నలిస్ట్ మరియు ఖమ్మంలి ప్రైస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ కె.జానీపాషా ధన్యవాదాలు తెలిపారు..

# సిటి బస్టాండ్ గా 'ఖమ్మం పాత బస్టాండ్'



### -పున:ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఆర్టీసీ
### - రవాణాశాఖ మంత్రి పువ్వాడ ఆదేశాలతో నేటి నుండి పలు సర్వీస్లు ప్రారంభం
### -హర్షం వ్యక్తం చేస్తున్నా ప్రజలు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం నడిబొడ్డు.. నిత్యం జనం.. బస్సుల సందడి.. హరన్ల మోత.. మోటర్ సైకిళ్ల సందడి.. ఇబ్బడిముబ్బడిగా ఆటోలు.. ఎప్పుడు సందడిగా ఉండే ఖమ్మం పాత బస్టాండ్.. ఇప్పుడు వెలవెలబోతుంది.. ఏళ్ల తరబడి ప్రజలను, ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఖమ్మం బస్టాండ్ హరన్ చప్పుడ్లు లేక, బస్సుల మోత లేక వెలవెలబోయింది.. బస్టాండ్ వైపు తిరిగి చూసే నాథుడే కరువైయ్యారు.. బస్టాండ్ బైపాస్ కు వెళ్లడంతో నిత్యం కళకళలాడే కమాన్ బజార్, బొమ్మనసెంటర్, బస్టాండ్ సెంటర్ వెలవెలబోతున్నాయి.. వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. చిరువ్యాపారులు వేరే వ్యాపారులు, వేరే ప్రాంతాలను ఎంపిక చేసుకుని వెళ్లిపోయారు. ఉన్నవారు తీవ్రంగా నష్టపోతూ వ్యాపారం చేసుకుంటున్నారు.. ఇదిలా ఉంటే ఖమ్మం నగరానికి వచ్చే ప్రజలకు, ప్రయాణికులకు అదనపు భారం తప్పడం లేదు. ఎక్కువ పని ఉండేది పాత బస్టాండ్ ఏరియా.. ఆసుపత్రులు,వ్యాపారాలన్ని ఉన్న ఈ ఏరియాకు ప్రజలు రావాలంటే రాకపోకలకు మరో రూ.100 అదనపు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇదింతా చాలా సమస్యగా మారింది. కాగా ఆనోట, ఈ నోట సమస్యను తెలుసుకున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలను మార్చేందుకు సిద్దమైయ్యారు. బస్టాండ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగానే మొదటిగా ట్రైయిల్ రన్ వేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్లే ఖమ్మం నగరం నుంచి వందలాధి గ్రామాలకు రవాణా సౌకర్యం అందించిన ఖమ్మం ఆర్టీసీ బస్టాండ్ కు పూర్వవైభవం వచ్చే అవకాశం కనిపిస్తోంది... గత 8నెలల క్రితం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సుల సర్వీసులు ప్రారంభం కావడంతో ఖమ్మం నడిబోడ్డున ఉన్న పాత బస్టాండ్ మూసివేశారు.

దీంతో జనసందడి లేకుండా పోయింది.. కాగా ప్రజల భాదను అర్థం చేసుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో నేటి నుండి పల్లె వెలుగు,సిటీ సర్వీస్లు ఖమ్మం పాత బస్టాండ్ నుంచి ప్రారంభమయ్యాయి. ప్రజల సౌకర్యార్థం పూర్తి సిటీ సర్వీసులు మరియు పల్లె వెలుగు సర్వీస్లు నేటి నుండి ఖమ్మం పాత బస్టాండ్ నుంచి అందుబాటులోకి వచ్చాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజలకు అన్ని విధాలుగా ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకొని వచ్చారు. అదేవిధంగా కొత్త బస్టాండ్ నుండి కూడా యధావిధిగా సర్వీసులు నడుస్తాయి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి ఖమ్మంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడిందని నగర ప్రజలు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఖమ్మం పాత బస్ స్టాండ్ కు పూర్వ వైభవం వచ్చిన నేపథ్యంలో ఖమ్మం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్ వాడి స్కూల్ టిచర్ పదోన్నతి

### -పసుపు, కుంకుమతో సన్మానించిన కార్పొరేటర్ కర్నాటి కృష్ణ



**(ఖమ్మం-విజయంన్యూస్)**

ఖమ్మం నగరంలోని 41 వ డివిజన్ లో చెరువుబజార్ అంగన్ వాడి స్కూల్ టిచర్ రాధిక సుపర్ వైజర్ గా పదవోన్నతి పొందినది. ఈ సంధర్భంగా డివిజన్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ శనివారం సన్మాన కార్యక్రమం ఎర్పాటు చేశారు. %జణూశీ% కవిత, సుపర్ వైజర్ సునీత గ అతిథిలుగా ఆహ్వానించి అంగన్ వాడి టిచర్ రాధిక ను కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ శాలువతో , చీర , పసుపు కుంకుమతో సత్కరించారు. రాధిక టిచర్ గా డివిజన్ లో 2006 సంవత్సరం నుండి ఈ రోజు వరకు చేసిన విధి నిర్వహన కార్యక్రమలను వివరించి ఆమె సేవలను కార్పొరేటర్ కొనియాడారు. ఈ సంధర్భంగా సీడీపీవో కవిత మాట్లాడుతూ.. అంగన్ వాడి, టీచర్స్ అంగన్ వాడి సెంటర్స్ నిర్వాణ తోపాటు డివిజన్స్ లో పలు సామాజిక , స్వచ్చంద కార్యక్రమ సేవలు చేస్తున్నారని వారికి మంచి పేరు తేవాలన్నారు. ఇలాగే పదోన్నతులు పొంది సమాజం లో గౌరవ ప్రతిష్టలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు బజార్ ప్రెమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు క్రిష్ణకుమారి, అంగన్ వాడి టిచర్స్, స్వప్న, జ్యోతి, ఖాజఉస్మాన్ బేగం , అరుణ , ఉపేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, డిసెంబర్ 17(విజయంన్యూస్):**

క్రీడాభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న నూతన టెన్నిస్ కోర్టుల పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ. 58 లక్షల వ్యయంతో 3 సింథటిక్ టెన్నిస్ కోర్టుల ఏర్పాటు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. బేస్ కోర్స్, బిటి పనులు పూర్తయినట్లు ఆయన అన్నారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు, లైటింగ్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. సింథటిక్ సర్ ఫెస్ 7 లేయర్లకు గాను 5 లేయర్లు పూర్తయినట్లు, ఇంకనూ 2 లేయర్ల, గ్యాలరీ నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పనుల్లో వేగం పెంచాలని, క్రీడాకారులకు త్వరితగతిన అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పరంధామ రెడ్డి, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, ఏఇ ఆదిత్యరాజ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ షర్మిల పుట్టిన రోజు వేడుకలు

### - కేక్ కటింగ్ , రక్తదాన శిబిరం







**(ఖమ్మం-విజయంన్యూస్):**

ఖానాపురం ప్రశాంతి నగర్ వైస్సార్ తెలంగాణ పార్టీ ఆఫీస్ నందు ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి తుంపాల కృష్ణమోహన్ అధ్యక్షతన వైఎస్ఆర్ షర్మిల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల సేమియా పిల్లలకు కొరకు రక్తాన్ని సేకరించి అందజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి యొక్క అడుగుజాడలో నడుస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తూ రథసారథిగా ఉంటూ తనదైన శైలితో పార్టీ కార్యకర్తలను, అభిమానులను కాపాడుకుంటూ వస్తు నమ్ముకున్న వారికి వెన్న అంటూ ఉంటూ వస్తున్న డైనమిక్ లీడర్ షర్మిల అక్క అని కొనియాడారు. అక్క గొప్ప సంకల్పం, దీరత్వం ఉన్న నాయకురాలు మరియు తెలంగాణ ప్రజల ఆశా జ్యోతి, ఆ దేవుడి దీవెనలు ప్రజల ఆశీస్సుల ఎల్లవేళలలో ఉంటాయని అలాగే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుదీర్, నగర అధ్యక్షుడు తుమ్మా అప్పిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఆలస్యం సుధాకర్, ఖమ్మం అసెంబ్లీ పోలింగ్ బూత్ కన్వీనర్ మర్రి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, ఆలస్యం రవి, యాకా లక్ష్మీ, గణపరవు సురేష్ , సుధాకర్, అరుణ పాల్గొన్నారు.

vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# 38వ డివిజన్ లో నగర పారిశుద్ధ్య కార్మికులకు ఎం.పీ.జే ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ




ఖమ్మం,డిసెంబర్ 17(విజయంన్యూస్)
కస్బా బజార్ లోని, ఎంపీజే ప్రధాన కార్యాలయంలో నగర పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ జరిగింది. జిల్లా ఎంపిజె అధ్యక్షులు షేక్. ఖాసిమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడవ పట్టణ సిఐ సర్వయ్య, విశిష్ట అతిథిగా ఎం.డి. ఇలియాస్, జెఐహెచ్ రాష్ట్ర కార్యదర్శి ఎంపిజె ఫౌండర్ మెంబర్ లు హాజరయ్యారు. అతిధులుగా ఖమర్, మాజీ గ్రంధాలయ చైర్మన్, ఎం.డి. షౌకత్ అలీ, మాజీ కార్పొరేటర్ హాజరయ్యారు. సిఐ సర్వయ్య మాట్లాడుతూ ఎంపిజె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎం.డి.హకీమ్ మరియు సభ్యులు అజీజ్, గఫార్, ముస్తాక్, ఖాదర్, ఛోటుభాయి, ఇస్మాయిల్, సుజా, ఆసిఫ్, ఆదిల్, హుస్సేన్, జుబేర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరూ ౦ సుఖ,సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే వనమా

### - మహంకాళి అమ్మవారి గుడి లో ధ్వజస్తంభం పున ప్రతిష్ట
### - అమ్మవారికి పూజలు చేసిన : ఎమ్మెల్యే వనమా



(కొత్తగూడెం-విజయంన్యూస్)
కొత్తగూడెం మున్సిపాలిటీలోని 1వ వార్డ్ లో మహంకాళి అమ్మవారి దేవాలయంలో ధ్వజస్తంభం పున ప్రతిష్ట కార్యక్రమం శనివారం వైభోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హాజరై, అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, అమ్మవారి ఆలయ పూజారి నరేందర్, కౌన్సిలర్లు కోలాపూరి ధర్మరాజు, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, మాదా సత్యవతి, విజయ్, సత్యనారాయణ చారి బిఆర్ఎస్ నాయకులు యూసుఫ్, మాదా శ్రీరాములు, తాండ్ర శీను, కర్రీ అపర్ణ, కర్రి శేఖర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ పూజారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్కారు బడికి సహకార వెలుగు

### -నగదు అందజేసిన వీరన్న



కారేపల్లి డిసెంబర్17 (విజయం న్యూస్):
పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం సదుపాయాలు కల్పించినా, కొంత మౌలిక సదుపాయాల కొరత తరచూ వేధిస్తోంది. ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, కంప్యూటర్ పరిజ్ఞానం కోసం సాంకేతిక సామగ్రి, మధ్యాహ్న భోజన వసతి, తదితర సౌకర్యాల కల్పనకు నేను సైతం అంటూ కారేపల్లి మండల బి ఆర్ యస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్, తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియ జీవన్ లాల్ సూచన మేరకు 5000వేల రూపాయలు నగదు శనివారం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ అక్తర్ కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది వీరన్నకు ధన్యవాదములు తెలిపారు. దాతలు ముందు రావడం వల్ల విద్యార్థులకు బోధన మరింత సమర్థంగా సాగేందుకు అవకాశం ఏర్పడుతోందన్నారు.

# సమాజానికి ఏం ఇస్తున్నామో.. అది తిరిగి పొందాలి

### - అవినీతి రహిత సమాజం కోసం పనిచేద్దాం
### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస్ రావు



ఖమ్మం, డిసెంబర్ 17(విజయంన్యూస్):
సమాజానికి మనం ఏమిస్తే అదే తిరిగి పొందుతామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లో న్యాయ శాఖ ఉద్యోగులకు అవినీతి రహిత సమాజం పై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీలతో ఉంటే సమాజం కూడా అదే రకమైన వాతావరణాన్ని కల్పిస్తుందని అన్నారు. అందరూ నీతి నిజాయితీలతో పనిచేస్తే సమాజం అటువంటి పరిస్థితులే అందరికీ కల్పిస్తుందని దీంతో సమాజమంతా సుఖసంతోషాలతో నిండిపోతుందని అన్నారు. ఏ విత్తనం వేస్తే అదే చెట్టు మొలకెత్తుతుందనే సామెతను ఉటంకిస్తూ న్యాయమూర్తి అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలంటే ముందు వ్యక్తి అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఒకవేళ సమాజమంతా చెడు లక్షణాలతో కుళ్ళిపోతే ప్రకృతి ప్రకోపించి తగిన శాస్తి జరుపుతుందని అన్నారు. దీనికి ఉదాహరణగా న్యాయమూర్తి ఆఫ్రికా దేశంలో సుడోం గోమెరో అనే గ్రామం గురించి వివరించారు. నీతి నియమాలు మంటగలిసిన ఆ గ్రామాన్ని అగ్నికీలలు భస్మం చేశాయని తెలిపారు. మనం మంచిగా ఉంటే మంచితనానికి ప్రతిగా మంచితనమే లభిస్తుందని అన్నారు. వరకట్న దురాచారాన్ని రూపుమాపాలని మగ పిల్లలు ఉన్న తల్లిదండ్రులు అందరూ తమ పిల్లవానికి కట్నం తీసుకోమని ప్రతిన పూనాలన్నారు. న్యాయమూర్తుల ఒకానొక సమావేశంలో ఒక కేరళ న్యాయమూర్తి తమ రాష్ట్రంలో అవినీతి ఉండదని సగర్వంగా ప్రకటించారని, అటువంటి ఉత్తమ లక్ష్యం దిశగా మనందరం పయనించాలని ఆయన ఉద్బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆశ మానవ స్వభావమని, అదే అవినీతికి మనిషిని ప్రేరేపిస్తుందని అన్నారు. మనిషి యొక్క వ్యక్తిత్వం వెలకట్టలేనిదని కాబట్టి అవినీతికి పాల్పడి దానికి విలువ నిర్ణయించవద్దని ఆయన కోరారు. విలాసవంతమైన జీవితంలో సౌకర్యం ఉండవచ్చేమో కానీ నీతివంతమైన జీవితంలో సంతృప్తి నిశ్చయంగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్లు లోక్ అదాలత్ కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. డానిరూత్, ఎన్. అమరావతి, కె. ఆశారాణి , ఎన్. శాంతి సోనీ, పి. మౌనిక, ఆర్. శాంతిలత, న్యాయవాద సంఘం అధ్యక్షుడు గొల్లపూడి రామారావు, జిల్లా కోర్టు నాజర్ రాదే శ్యామ్, సాంకేతికాధికారి ఎస్. ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# లేఆవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా మంజూరు చేయాలి

### -అధికారులను ఆదేశించిన కలెక్టర్




ఖమ్మం, డిశంబరు 17(విజయంన్యూస్):
లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఖమ్మం, నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (22) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పిదపనే అనుమతులు జారీచేయాలని కలెక్టర్ సూచించారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళిక ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఇరిగేషన్ సిఇ శంకర్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాథ్, పంచాయితీ రాజ్ ఇఇ శ్రీనివాస్, మధిర మునిసిపల్ కమీషనర్ రమాదేవి, డిసిటీఓ వికాస్, ఖమ్మం అర్బన్ రూరల్, తహశీల్దార్లు శైలజ, సుమ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.